## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది:14-05-2017.**

## నగర పోలీస్ కమీషనర్ వారి ఆద్వర్యంలో 'అభయం' ద్వారా ఉచిత శిక్షణ పొంది కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన అభ్యర్ధులకు అభినందన

ది.16.10.2016న కానిస్టేబుల్ ప్రవేశ పరీక్షను పురస్కరించుకుని నగరంలో పనిచేస్తూ కానిస్టేబుల్ ప్రవేశ పరీక్షకు అర్హత ఉన్న హోంగార్డులకు వారి ఆర్ధిక పరిస్ధితిని దృష్టిలో ఉంచుకుని వారికి సాయం చేయాలనే ఉద్దేశంతో విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐ.పి.యస్ గారు అర్హత ఉన్న హోంగార్డులందరికి మరియు పేద యువతకు ప్రత్యేక టీచర్లచే అభయం పేరిట ఉచిత శిక్షణా తరగతులను కె.ఎస్.వ్యాస్ కాంప్లెక్స్నందు ఏర్పాటు చేశారు.

ఈ శిక్షణ 53 రోజులు పాటు అనగా ది.07.09.2016 నుండి 29.10.2016 వరకు సెంటర్ ఫర్ ఎగ్జామినేషన్ ఇన్స్టిట్యూట్ నుంచి వచ్చిన మంచి అధ్యాపకులచే శిక్షణ ఇప్పించడం జరిగింది.

ఈ యొక్క శిక్షణా తరగతులకు 140 హోంగార్డులు మరియు 90 మంది పేద యువత హాజరవ్వడం జరిగింది. ఉచిత శిక్షణా తరగతులకు హాజరయిన 140 హోంగార్డులలో 77 మంది ప్రలిమ్స్ క్వాలిఫై కాగా అందులో 28 మంది కానిస్టేబుల్ పోస్టులు సాధించడం జరిగింది, పేద యువతలో 90 మందికి 7 గురు ఉద్యోగం సధించారు, ఇందులో ఒక యువతి కూడా ఉంది.

కమీషనర్ గారు మాట్లాడుతూ హోంగార్డ్సు పోలీస్ శాఖలోని వివిధ విభాగాలలో సేవ చేస్తున్నారు వారికి ఉచిత కానిస్టేబుల్ శిక్షణ ఇప్పించాలనే ఉద్దేశంలో 'అభయం' పేరిట ఉచిత శిక్షణా తరగతులను ప్రారంభించడం జరిగింది. ఇదే సమయంలో సమాజంలోని పేద యవతకు కూడా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.

ఈ సందర్భంగా పోలీస్ కమీషర్ గారు శిక్షణ ఇచ్చిన అధ్యాపకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు వారికి కృతజ్ఞతలు చెప్పటానికి మాటలు చాలవని అన్నారు. అధ్యాపకులకు పంపంచిన శ్రీ కొమ్మూరి శ్రీధర్, సెంటర్ ఫర్ కాంపిటెటివ్ ఎగ్జామినేషన్స్కు అభినందన తెలిపారు.

హోంగార్డులకు మరియు పేద యువతకు ఉచిత స్టడీ మెటీరియల్ అందించిన, శ్రీ పోనుగంటి శివయ్య, అనూ పబ్లికేషన్స్ మరియు శ్రీ మాకేం శేషు, ఎస్&ఎఫ్ పబ్లికేషన్స్ వారికి కృతజ్ఞతలు తెనిపారు.

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గారు ఎంపికైన వారిని మరింత ఉత్సాహంగా పోలీస్ ఉద్యోగం నందు సేవానిరతితో విధులు నిర్వర్తించాలని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో డి.సి.పి.లు శ్రీ జి.వి.జి.అశోక్ కుమార్, శ్రీ పాలరాజు గారు, సాయుదధళ ఎ.సి.పి. కె.కోటేశ్వరరావు గారు, సౌత్ జోన్ ఎ.సి.పి. శ్రీనివాసరావు గారు, ఎస్.బి. ఎ.సి.పి రమేష్ బాబు గారు మరియు కానిస్టేబుల్కు ఎంపికైన నగర హోంగార్డులు పేద యువత పాల్గొన్నారు.

---xx---